నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

గురువారం 2 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 2, 2023 | RAJANNA SIRCILLA | పేజీలు : 12 PAGES


# ధర్మపురి ప్రగతిసిరి

**తొమ్మిదిన్నరేండ్లలో ₹1700 కోట్లకుపైగా నిధులతో అభివృద్ధి**

స్వరాష్ట్ర ఫలం.. నవశకం

- సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి, మంత్రి ఈశ్వర్ కృషితో తిరిగిన దశ
- మారిన నియోజకవర్గ రూపురేఖలు
- పల్లెపల్లెనా ప్రగతి పరుగులు.. ఇంటింటికీ సంక్షేమ ఫలాలు
- ₹247.86 కోట్లతో ఎత్తిపోతల పథకాల నిర్మాణం
- నృసింహుడి క్షేత్రానికి మహర్దశ
- ₹141కోట్లతో టెంపుల్ సిటీగా మార్పు
- నియోజకవర్గ ప్రజల హర్షం

..మధ్యపేజీలో

ధర్మపురి దశ తిరిగింది. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రగతి పరవళ్లు తొక్కింది. నాటి సమైక్య రాష్ట్రంలో నిరాధారణకు గురై వెనుకబడిన ఈ ప్రాంతం, నేడు స్వరాష్ట్రంలో సిరిపురిగా మారింది. ప్రగతి ప్రదాత కేసీఆర్ సహకారం, మంత్రి ఈశ్వర్ కృషితో గడిచిన తొమ్మిదిన్నరేండ్లలోనే రూపురేఖలన్నీ మార్చుకొని ప్రగతికి చిహ్నంగా నిలుస్తున్నది. ఏకంగా ₹1700కోట్ల నిధులతో ప్రతి మూలన అభివృద్ధి ముద్రలు వేసుకొని సరికొత్తగా కనిపిస్తున్నది. ప్రధానంగా చెరువుల మరమ్మతు, చెక్‌డ్యాంలు, ₹247.86 కోట్లతో ఎత్తిపోతల పథకాల నిర్మాణంతో నీటి లభ్యత పెంచుకొని వ్యవసాయకంగా ఎంతో పురోగతి సాధించింది. ఇంకా నృసింహుడు కొలువైన ధర్మపురి క్షేత్రం ₹141కోట్లతో టెంపుల్‌సిటీగా మారుతుండగా, నియోజకవర్గ ప్రజల్లో హర్షం వ్యక్తమవుతున్నది.

- జగిత్యాల, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ)





ధర్మపురిలో సీఎం కేసీఆర్ సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి ఈశ్వర్







సిద్ధమవుతున్న వేదిక



## నేడు ధర్మపురికి సీఎం కేసీఆర్

- ప్రజా ఆశీర్వాద సభకు రాక
- లక్ష మంది ప్రజలు వచ్చే అవకాశం
- పూర్తయిన ఏర్పాట్లు
- వాహనాల పార్కింగ్ కోసం స్థలాల కేటాయింపు
- పరిశీలించిన మంత్రి కొప్పుల ఈశ్వర్
- నియోజకవర్గ నలుమూలల నుంచి తరలిరావాలని పిలుపు

..మధ్యపేజీలో

ప్రగతి రథ సారథి, బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ ధర్మపురి ప్రజాఆశీర్వాద సభకు సర్వం సిద్ధమైంది. గురువారం సాయంత్రం 4 గంటలకు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వేదికగా సభ నిర్వహించనుండగా, పార్టీ నాయకత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి దాదాపు లక్ష మంది హాజరయ్యే అవకాశం కనిపిస్తుండగా, బుధవారం ఏర్పాట్లను మంత్రి కొప్పుల ఈశ్వర్ పరిశీలించారు. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తరలిరావాలని పిలుపునిచ్చారు.

- ధర్మపురి, నవంబర్1

## మీకు సేవ చేయడానికే వచ్చా

- ఎమ్మెల్యేగా గెలిపించండి.. మీ కోసం పనిచేస్తా
- ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరిస్తా
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- ఆరెపల్లి, సంకెపల్లి, రుద్రవరంలో ఇంటింటా ప్రచారం



వేములవాడ రూరల్: మండలం ఆరెపల్లిలో ప్రచారంపై నుంచి మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

..11లో

## మళ్లీ విజయం మనదే

- మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ • ఎన్నరుపుపల్లిలో బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్, బీజేపీ నాయకులు
- కండువా కప్పి ఆహ్వానించిన రసమయి



ఇల్లంతకుంట: రంగపేటలో వృద్ధురాలికి నమస్కరిస్తున్న మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, రసమయి

..8లో

## బలవంతంగా కండువా కప్పారు

• నేను బీజేపీలో చేరలేదు • నేరెళ్ల జ్యోతక్క

.. 9లో

## అభివృద్ధిని వివరిద్దాం అసత్యాలను తిప్పికొడుదాం

- కాంగ్రెస్ నేతల తీరును ఎండగడుదాం
- నాటి పాలనలో కష్టాలను మననం చేద్దాం
- నేటి పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని గడపగడపకూ తీసుకెళ్దాం
- మంత్రి కేటీఆర్‌ను లక్షకుపైగా మెజార్టీతో గెలిపించుకుందాం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- గంభీరావుపేటలో బీఆర్ఎస్ మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం




గంభీరావుపేట : కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్

.. 8లో

## రామన్నకే పట్టం కడుదాం

- అభివృద్ధి ప్రదాతను ఆశీర్వదిద్దాం • లక్ష మెజార్టీతో గెలిపించుకుందాం
- సిరిసిల్లలో బీఆర్ఎస్ నేతల ప్రచారం • వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు
- ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించిన నేతలు

.. 9లో



సిరిసిల్లలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు